సూపర్ సిక్స్ పథకాలు వివరించిన అర్చన

విశాలాంధ్ర - జలుమూరు : మండలం, రావిపాడు, రావిపాడు కాలనీ, ఏనేటి కొత్తూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి వెళ్ళి తెలుగుదేశం-బిజెపి-జనసేన ఉమ్మడి కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి, ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి కి మరియు పార్లమెంట్ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్నాయుడు కి సైకిల్ గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బగ్గు అర్చన నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తెలుగుదేశం, బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన సాగాలంటే మళ్ళీ వైసీపీ గెలవాలి

విశాలాంధ్ర - కవిటి : ప్రజా సంక్షేమ పాలన కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావాలని వైసిపి సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ ఛైర్పర్సన్ పిరియా విజయసాయిరాజ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం కవిటి టౌన్ లో గల అగ్నికుల క్షత్రియ భవనంలో కవిటి మండల పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు, మాజీ వాలంటీర్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ తో కలిసి విజయ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక అయిన వాలంటీర్ వ్యవస్థ పై జనసేన టిడిపి నాయకులు లేనిపోని అబండాలు మోపి వాలంటీర్ వ్యవస్థ నిర్వీర్యానికి కుయుక్తులు పన్నారని అన్నారు. అదే నేతలు మళ్లీ యూటర్న్ తీసుకొని త్వామ అధికారంలోకి వస్తే వాలంటీర్లకు వేతనాలు పదివేల రూపాయలు అందజేస్తాం అనడం వారి కుటిల రాజకీయానికి నిదర్శమని అన్నారు. ప్రభుత్వంలో ఐదేళ్ళలలో చేసిన అభివృద్ధిని, అందిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని, సంక్షేమ పాలన సాగాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చేస్తే తప్ప మనకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి జరగదని,గత తెలుగుదేశం ప్రభుత్వం,ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పాలన తేదాను గమనించాలని,వైసిపి అభ్యర్థులను అత్యదిక మెజారిటితో గెలిపించాలని పార్టీ శ్రేణులకు కోరారు. ఈ కార్యక్రమంలో ఇచ్చాపురం నియోజకవర్గ పరిశీలకులు చింతాడ రవి, శాసన మండలి సభ్యులు నర్తు రామరావు, మాజీ శాసన సభ్యులు నరేష్ కుమార్ అగర్వాల్, మండల ఎంపీపీ ప్రతినిది కడియాల ప్రకాష్, ఇచ్చాపురం, కవిటి మండల పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్, దేవరాజ్ సాహు, మండల కో ఆప్షన్ పాండవ చంద్రశేఖర్, ఏఎంసి ఛైర్మన్ యన్ బాబురావు,మండల జె సి ఎస్ అధ్యక్షులు జల్లు యుగంధర్, ఏఎంసి వైస్ ఛైర్మన్ యలమంచి నీలయ్య, కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మన్ రావు, పులకల శ్రీరాములు, రజని కుమార్ దోలాయి, బద్రి ప్రకాష్, ఎస్పీ నారాయణస్వామి, పూడి వరప్రసాద్, దూగాన భద్రాచలం, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సైకిల్'తో ప్రగతిబాటలో రాష్ట్రం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడే నినాదంలో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు జ్ఞాపకం చేసుకుని రాష్ట్ర సంక్షేమం కోసం ఆలోచించి సార్వత్రిక ఎన్నికల్లో 'సైకిల్'గుర్తుకు ఓటేయ్యాలని పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నాగరాజ్ పాత్రో 16వ వార్డులో ఓటర్లను తెలుగుదేశం పార్టీ వార్డు కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్‌రవి, బూత్ ఇన్‌ఛార్జి గౌడొ రవికుమార్, యువశక్తి ప్రతినిధులు దిలీప్ సాహు, మచ్చ రాజా, లక్ష్మిరెడ్డి రాజు, శ్యామ్‌సుందర్, లక్ష్మణ్ ప్రకాష్ తదితరులతో కలిసి విజ్ఞప్తి చేసారు. తెలుగుదేశం- బి.జె.పి-జనసేన కూటమి శ్రేణులు ఆదివారం వార్డు పరిధిలో ప్రచారాన్ని నాగరాజ్ పాత్రో ఆధ్వర్యంలో చేపట్టాయి. బి.జె.పి నియోజకవర్గ కన్వీనర్ బుద్దాల నిర్మల, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాళ్ళ ధర్మారావుల పర్యవేక్షణలో ప్రతీ ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలిసి అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు డాక్టర్ బెందాళం అశోక్, కింజరాపు రామ్మోహన్ నాయుడల విజయానికి తోడుండాలని కోరారు. కౌన్సిలర్లు గేదెల శేఖర్, నారాయణ బెహరా, పత్రి తవిటయ్య, టి.డి.పి రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి బత్తిన క్రిష్ణయ్య, పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా కార్యదర్శి ఆశి లీలారాణి, జిల్లా ముస్లిం మైనార్టీ విభాగం ప్రతినిధి ఎమ్డీ జిలానీ, దట్టి శ్రీను, కాళ్ళ అర్జునుడు, ఆశి చిరంజీవులు, రమేష్ పట్నాయిక్, గాలి పాపారావు, జన్నెల సంతోష్. సుభాష్ రౌళొ, బుగత జగన్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్, ప్రసాద్ ఆచారి, కొరాయి ధర్మరాజు, కాతిల క్రిష్ణ, గిన్ని వెంకట్, ఎన్.కోటి, గిలాయి క్రిష్ణ, సంతోష్ రథొ, కాళ్ళ అర్జునుడు, కె. రామారావు, బి.జె.పి ప్రతినిధులు విశ్వనాథం, నీలవేణి, క్రిష్ణవేణి, జనసేన రాష్ట్ర కార్యదర్శి తిప్పన దుర్యోధన, 10వ వార్డు ప్రతినిధి రోకళ్ళ భాస్కర్, రుక్మందర్‌లు పాల్గొని ఓటర్లను చైతన్య పరుస్తూ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు.

వైసీపీ అభ్యర్థి పిరియా విజయ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - సోంపేట : మండలం పలాసపురం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం ఆదివారం చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి రాష్ట్రవ్యాప్తంగా చేస్తూ జనరంజకమైన పాలన అంది స్తున్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని తెలుపుతూ మరోసారి జగన్‌కు ముఖ్యమంత్రిగా అవకాశం ఇస్తే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, ఎఎంసి చైర్మన్ బతకల మోహనరావు, శిలగాన భాస్కర్, జెసిఎస్ అధ్యక్షులు బుద్దాన శ్రీకృష్ణ, ఎన్ని అశోక్‌బాబు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అచ్చంనాయుడు నామినేషన్‌కు భారీగా తరలిరండి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ నెల 22న టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చంనాయుడు నామినేషన్ దాఖలు చేస్తున్నందున, భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తరలిరావాలని సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న పిలుపు నిచ్చారు. ఈ మేరకు ప్రతి గ్రామంలో ఆయా గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముందుగానే గ్రామాల్లో కల ఓటర్ల వద్దకు వెళ్లి నామినేషన్‌కు భారీ ఎత్తున తరలివచ్చి మన అభిమానాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సౌదీ అరేబియాలో మృతి చెందిన పొన్నాడ రాజు కుటుంబానికి సంత బొమ్మాళి మండలము ఉమిలాడ గ్రామానికి చెందిన యువకులు, ప్రజలు ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పొలాకి మండలము గుప్పిడిపేట గ్రామానికి చెందిన పొన్నాడ రాజు, ఇటీవల కాలంలో ఉపాధి కోసం సౌదీ అరేబియా పనులకు వెళ్ళి ఆరోగ్యము బాగులేక మృతి చెందారు. అయితే ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్న ఉదార స్వభావంతో, ఇంటికి ఒక పువ్వు ఈశ్వరుడికి ఒక దండ అన్న చందంగా యువకులు, గత మూడు రోజులుగా చందాలు వేసుకుని, గ్రామస్తులు కలసికట్టుగా, ఐకమత్యంగా 1,13000 రూపాయిలు ఆ కుటుంబానికి అందజేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు, ప్రజలు ఉన్నారు.

పంచాయితీ ఉప సర్పంచ్ పదవికి 'సాసుపల్లి' రాజీనామా

విశాలాంధ్ర - నరసన్నపేట : మేజర్ గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ పదవికి సాసుపల్లి కృష్ణబాబు ఆదివారం రాజీనామా చేశారు. ఈ విషయమై ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. గత 20 సంవత్సరాలుగా సిట్టింగ్ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ అనుచరునిగా, క్రమశిక్షణ కల్గిన కార్యకర్తగా వున్నానని, అనంతరం సాగునీటి సంఘం అధ్యక్షునిగా, పట్టణ వైసిపి అధ్యక్షునిగా కొనసాగుతూ, నరసన్నపేట మేజర్ గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్‌గా కొనసాగుతున్నానని తెలిపారు. పట్టణ ప్రజలకు ఎన్నో సేవలందించాలనే నా ఆశలన్నీ, సర్పంచ్ నియంత ధోరణి వలన అడియాశలయ్యాయని, సర్పంచ్ అధికార దర్పంతో అంతా నేనే అని పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. నరసన్నపేట మేజర్ పంచాయితీలో జరుగుతున్న ఆక్రమణలు, అవినీతి, పంచాయితీ ప్రజాధనం దుర్వినియోగాన్ని నిలుపుదల చేపట్టలేని, నిస్సహాయత కారణంగా ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నానని తెలియచేశారు. రాజీనామా చేసిన విషయాన్ని జిల్లా పంచాయితీ అధికారి వారికి తెలియచేశానని, నా రాజీనామాను ఆమోదిస్తారని కృష్ణబాబు అన్నారు.

పలాస టీడీపీ అభ్యర్థి శిరీషాకు బి.ఫారం

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గం ఎన్‌డిఏ ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీషా ఆదివారం అమరావతిలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బి.ఫారంను అందుకున్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో శిరీషా విజయం సాధించాలని చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. ఈ నెల 19వ తేదీన నిరాడంబరంగా పలాస తహశీల్దార్ కార్యాలయంలో తండ్రి మాజీ ఎమ్మెల్యే శివాజీ సమక్షంలో నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి దాఖలు చేశారు.

నేడే పాతపట్నం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి నామినేషన్

విశాలాంధ్ర - పాతపట్నం : 22వ తేది సోమవారం ఉదయం 11 గంటలకు పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గవైసీపీ అభ్యర్థి ని రెడ్డి శాంతి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గంలోని 5 మండలాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ అభిమానులు, ప్రజలు అధిక మొత్తంలో హాజరై ఈ నామినేషన్ కార్యక్రమం ను జయ ప్రదం చేయాలని ఆదివారం అభ్యర్థి రెడ్డి శాంతి పిలుపు నిచ్చారు. పాతపట్నం నియోజకవర్గం ముచ్చట గా మూడో సారిభారీ మెజారిటీ తో వైసీపీ విజయం సాధిస్తుందని రెడ్డి శాంతి ఆశాభావం వ్యక్తం చేశారు.

లావేరు పంచాయతీలో వైసీపీకి బిగ్ షాక్

వైసీపీ నుంచి టీడీపీ లో 500 మంది చేరిక

విశాలాంధ్ర - రణస్థలం : నియోజకవర్గము లావేరు మండల కేంద్రం లావేరు పంచా యతీ లావేటిపాలెం లో వైసీపీ ని వదిలి టీడీపీ లో 180 కుటుంబాలు లావేరు టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, మాజీ ఏఎంసి చైర్మన్ యినపకుర్తి తోటయ్య దొర ఆధ్వర్యంలో 500 మంది చేరారు. వీరికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్డీయే ఉమ్మడి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎస్సీలు 300 మంది, బిసి యాదవలు 200 మందికిపైగా వైసీపీ నివీడి టీడీపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బంటుపల్లి సర్పంచ్ నడుకుదిటి రజినీ ఏన్‌ఈఆర్ లావేరు పంచాయతీ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మందస : మండలం కొత్తకమలాపురం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి చెందారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. కవిటి మండలం దూగానపుట్టుగ గ్రామానికి చెందిన బల్ల జోగారావు (52) తన బంధువులైన శేషమ్మ, జశ్వంత్‌లతో కలిసి ద్విచక్ర వాహనంపై వజ్రపుకొత్తూరు మండలం ధర్మపురం గ్రామంలో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా కొత్త కమలాపురం జాతీయ రహదారి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో జోగారావు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా శేషమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా బాలుడు జశ్వంత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న నేషనల్ హైవే అంబులెన్సు సిబ్బంది ఘటన స్థలానికి చేరుక ఒని గాయపడిన మహిళకు చికిత్స నిమిత్తం హరిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై మందస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు సిర్ల వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు డి.సి.సి.బి మాజీ డైరెక్టర్ సిర్ల రవిచంద్ర (బుజ్జి) తన అనుచరులు కుటుంబ సభ్యులతో ఆదివారం రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. వీరికి మంత్రి డా.సీదిరి అప్పలరాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ తన రాజకీయ గురువు దివంగత నేత అప్పయ్యదొర అని, ఆయన అడుగు జాడల్లో రాజకీయాల్లో పాఠాలు నేర్చుకున్నానని అన్నారు. అలాంటి రాజనీతిజ్ఞుడు లేకపోయినా రాజకీయాల్లో రాటుదేరుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరిపాలన దక్షత, అభివృద్ధి, కాంక్ష తనను ఆకట్టుకున్నాయని, అందుకే ఆయన నేతృత్వంలో పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని, రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేసిన అభివృద్ధి, సంక్షేమం చూసి పార్టీలో చేరానని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో రెండోసారి పలాస ఎమ్మెల్యేగా డాక్టర్ సీదిరి అప్పలరాజు గెలవనున్నారని, అందుకు తాను కృషి చేస్తానని స్పష్టం చేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో రవిచంద్ర పార్టీలోకి ఆహ్వానిస్తే సూదికొండను ఆక్రమించుకున్న ఒక వ్యక్తి దానిని అడ్డుకుంటే తప్పుగా భావించిన ఆయన నేడు పసువు కండువా కప్పుకొని టీడీపీలో చేరి తనను ఓడిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, ఆ వ్యక్తే రవిచంద్రను పార్టీలోనికి రానివ్వకుండా అడ్డుకున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రవిచంద్ర వైసీపీలోకి రావడంతో పార్టీ మరింత బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్.పి.వి అధినేత శ్రీనివాసరెడ్డి, హనుమంతు వెంకటరావు, బల్ల శ్రీనివాసరావు, డాక్టర్ దున్న క్రిష్ణారావు, మల్లా రవి, పలాస మున్సిపల్ వైస్ చైర్మన్ బొర బుజ్జి, బడగల బల్లయ్య, పోతనపల్లి హరితో పాటు సిర్ల రవిచంద్ర, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు చేతులు మీదుగా బీ-ఫారం అందుకున్న అభ్యర్థులు

విశాలాంధ్ర - రణస్థలం : ఉండవల్లి లోని నారా చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చేతులు మీదగా బీ-ఫారం పత్రాలను అందుకున్న విజయనగరం పార్లమెంట్ ఎన్డీయే కూటమి లోక్ సభ అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడు, ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు మాజీ మంత్రులు కిమిడి కళావెంకటరావు, కోండ్రు మురళీ మోహన్, పూసపాటి అధితి గజపతిరాజు, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

'బగ్గు'కు బి-ఫాం పత్రమందించిన చంద్రబాబు

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి ఆదివారం బి-ఫాం పత్రం అందుకున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, ఎన్.చంద్రబాబు నాయుడు తన నివాసగృహంలో రమణమూర్తికి బి-ఫాం పత్రాన్ని అందచేశారు. అలాగే శ్రీకాకుళం ఎంపి అభ్యర్థి, కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి, కింజరాపు అచ్చెన్నాయుడుకు, పలాస ఎమ్మెల్యే అభ్యర్థి, గౌతు శిరీషకు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి, బెందళాం అశోక్‌కు, ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థి, కూన రవికుమార్‌కు, పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి, మామిడి గోవిందరావుకు, శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి, గొండు శంకర్‌కు టిడిపి జాతీయ అధ్యక్షులు, చంద్రబాబునాయుడు బి-ఫాం పత్రాలు అందచేశారు.

గిరిజన పల్లెల్లో వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి ప్రచారం...

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం సముద్రమట్టానికి సుమారు రెండువేల మీటర్లు యెత్తున.ఉన్న అల్తి పంచాయితి రేనిగూడ,ౕంగుల గూడ రెల్లిగూడ తామరగూడ గిరిజన పల్లెల్లో పాతపట్నం వైసిపి అభ్యర్థి. ఎంఎల్ఏ రెడ్డి శాంతి.ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు గిరిజనుల ఆర్థికాభివృద్ధికి, సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తూన్న పథకాల్ని ఎంఎల్ఏ శాంతి గిరిజనులకు వివరించారు కరపత్రాలు పంపిణీ చేశారు ప్రచారంలో వైసిపి మండల కమిటీ అధ్యక్షులు సారిపిల్లి ప్రసాధరావు, కలమట రమేష్ వైసిపి జిల్లా కార్యదర్శి భూర్లె శ్రీనివాస్ రావు తదిరులు న్నారు.

ఎన్డీయే కూటమి విజయం చారిత్రాత్మకం

విశాలాంధ్ర - అరసవల్లి : అదోగతి పాలైన రాష్ట్రం గాడిన పడేందుకు ఎన్డియే కూటమి విజయం చరిత్రక అవసరమని మాజీ ఎంపీపీ గొండు జగన్నాధరావు పేర్కొన్నారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం ఒప్పంగి గ్రామపంచాయతీ పరిధిలోని శ్యామ్ పాలెం గ్రామంలో దొండపాటి.లక్ష్మి ప్రసాదు, బలగ సూర్యారావు,బలగ తాతా రావు, రెడ్డి డిల్లేశ్వరరావు ఉంద్రాల రాజు, లడ్డు విశ్వనాథం, రౌథర్ల విష్ణువర్ధన్, బలగరాజు, బలగ నరసింహారావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రజాగళం బాబు సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అయిదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం 30 ఏళ్ళు వెనుకబాటుకి గురైందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల శ్రేయస్సుకు ఎన్డియే కూటమి అవసరమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గా గొండు శంకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం టీడీపీ, జనసేన. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పార్టీ బీ ఫారం అందుకున్న బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : ఉమ్మడి పార్టీల అభ్యర్థి తెలుగుదేశం పార్టీ నాయకులు బగ్గు రమణమూర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయడంతో పార్టీ బీఫారం అందుకున్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం గుంటూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బి ఫారం అందించారు. బీ-ఫారాం అందించి,రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కృషి చేయాలని ప్రమాణం చేయించరని ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ బి ఫారం అందించిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బైరి భాస్కరరావు మండలం పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకట అప్పలనాయుడు సిటీ సింహాచలం పాల్గొన్నారు.

బాబును మళ్ళీ రప్పిద్దాం

విశాలాంధ్ర - పోలాకి : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రజలు శ్రేయస్సు కోసం బాబును మళ్ళీ రప్పిద్దాం అనే కార్యక్రమం ప్రారంభి స్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మిరియపల్లి వెంకట అప్పలనాయుడు తెలిపారు.ఆదివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి చరవాణి ద్వారా విశాలాంధ్రకు తెలిపారు.బాబును మళ్ళీ రప్పిద్దాం అనే కార్యక్రమం ఆదివారం అవగాహన కార్యక్రమం మంగళగిరి ప్రధాన కార్యక్రమంలో జరిగినట్లు తెలిపారు.ప్రజా శ్రేయస్సు కోసం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల ముందుకు తీసుకు వెళ్తున్నట్లు చెప్పారు.ఈ నేపథ్యంలో రాష్ట్రానికి చంద్రబాబు అవసరం అని అందుకే బాబును మళ్లీ రప్పిద్దాం కార్యక్రమం ప్రారంభించినన్నట్లు తెలిపారు. జరిగిన అవగాహన కార్యక్రమంలో బైరి భాస్కరరావు చిట్టి సింహాచలం పాల్గొన్నారు.

ప్రతీ వాహనం విధిగా తనిఖీ : ట్రైనీ కలెక్టర్ రవీంద్రన్ నీనా

విశాలాంధ్ర - పొందూరు : ఎన్నికలు సమీపిస్తున్న వేళ మద్యం, నగదు అక్రమ రవాణా పెరుగుతుందని అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రతీ వాహనాన్ని విధిగా తనికీ చేయా లని ట్రైనీ కలెక్టర్ రవీంద్రన్ నీనా అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలం రాపాక వద్ద చెక్పోస్టును పరిశీలించి తనే స్వయంగా తనికీలను పరిశీలించారు. రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని సూచించారు. అధికార్డులకు, సూచనలు సలహాలు అందించారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - ఆమదాలవలస : తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడిగా ప్రభుత్వం ఏర్పాటు చేయడంతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ సనపల డిల్లేశ్వరరావు నూకరాజు అన్నారు. ఆదివారం కొత్తవలస గ్రామం లో మాజీ సర్పంచ్ గురుగు బెల్లిమోహనరావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల అమలుపై కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంచిపెట్టి ఓట్లును అర్థించారు. అనంతరం వారు మాట్లాడు తూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవి కుమార్, ఎంపీ అభ్యర్థి అయిన కింజ రాపు రామ్మోహన్ నాయుడుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరా రు. అధికారం చేపట్టిన వెంటనే వృద్ధు లకు వికలాంగులకు వంటర మహిళలకు పింఛన్లు నాలుగువేల రూఎయలు చేస్తారని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణంతో పాటు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచి తంగా అందిస్తామన్నారు. ప్రతి మహిళకు ఏడాది 18 వేల రూపాయలు సహాయం ఇవ్వనున్నట్టు చెప్పారు. ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే అంత మంది విద్యార్థులకు ఏడాదికి 15 వేల రూపా యలు అందిస్తామని ప్రతి రైతుకు పెట్టు బడి సాయం కింద ఏడాదికి 20,వేలు అందిస్తామన్నారు. వీటితోపాటు నిరుద్యోగ యువతకు నెలకు 3 వేల రూపాయల గౌరవ వేతనం పాటుగా యేటా నాలుగు లక్షల ఉద్యో గాలు కల్పిస్తామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అడుగంటి పోయిందని అభివృద్ధి నిలిచిపోయింది అన్నారు. ఉద్యోగులు కార్మికులు రైతులు పేద మధ్యతరగతి కుటుంబాలు ఎంతో నష్టపోయి అన్నా రు. ప్రజలు రానున్న ఎన్నికల్లో తెలుగు దేశంకు ఓట్లు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు బగాది శ్రీనివాసరావు హనుమంతు కృష్ణ వాసుదేవరావు జనసేన నాయకుడు పైడి ధనుంజయ రావు జి.రాజారావు జి. మల్లేశ్వరరావు కె. సురేష్ కుమార్ వందాన ఉదయ్ కుమార్ సనపల చెల్లంనాయుడు అన్నెపు భాస్కరరావు బత్తుల బుజ్జి నేతింటి జ్యోతిశ్వరరావు పొట్నూరు కొండలరావు ఎండ అప్పల నాయుడు బాల లక్ష్మణరావు అల్లు సూర్యనారాయణ టిడిపి సీన్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మందస మండలంలో వైసీపీలోకి వలసల పర్వం

విశాలాంధ్ర - మందస : వైసీపీ లోకి చేరికల పర్వం కొనసాగుతుంది. మండలం కొండలోగాం పంచాయతీలో చాపరాయి, జన్నివీధి, ఇంద్రాడ వీధి, చింతచెట్టు వీధికి చెందిన సుమారు 90 కుటుంబాలు మంత్రి డా.సీదిరి అప్పలరాజు సమక్షంలో ఆదివారం పార్టీలో చేరారు. వీరిలో దుర్యోధన, జోగారావు, లక్ష్మణ రావు, నర్సింహులు, దుదుస్తి, శ్రీనివాస్, హరికృష్ణ కళ్యాణ్, భువనేశ్వర్ రావు, కామేష్, సంతోష్, దివాకర్, పూర్ణచంద్రరావు, గోపాల్, మాధవరావు, గణేష్ నరేష్ సింధు, విశ్వనాథ్, బాలాజీ, సన్యాసి రావు, మహేష్, నారాయణ, మాధవరావు, జగపతి, సుబాష్, హేమంత్, జంగ మయ్య, ఆదినారాయణ, కిరణ్, రామారావు, ప్రియాంక, నర్సమ్మ, పారమ్మ, లక్ష్మీ, ముత్యాలు, కుమారి, మహాలక్ష్మి, జానకమ్మ, జయమ్మ, సరోజినీ, సునీత, పార్వతి, గున్నమ్మ, గౌరమ్మ, కాంతమ్మ, సాయమ్మ, పుణ్యావతి, రాజ్ కుమార్, జోగేశ్వరరావులు ఉన్నారు. పార్టీలో చేరిన వారిని కండువా వేసి మంత్రి అప్పలరాజు సాదర స్వాగతం పలికారు. వైసీపీ తోనే అభివృద్ధి సాధ్య పడుతుందని, అందరం కలిసి ఐకమత్యంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. అనంతరం పలువురు మందస మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ 80 శాతం ఖాళీ అయిపోయిందన్నారు. మంత్రి డా.సీదిరి చేసిన అభివృద్ధి చేరికలకు కారణం అన్నారు. రానున్న ఎన్ని కల్లో డా.సీదిరి అప్పలరాజు విజయం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు, జెడ్పీటీసీ చంద్రమ్మ బాల కృష్ణ, బృందావన్, దుంబురు, సర్పంచ్ వనితా నాగేష్, డిల్లీ తదితరులు పాల్గొన్నారు.

పాముల సయ్యాట

విశాలాంధ్ర - మందస : మండలం దబారు గ్రామంలో శనివారం సాయంత్రం ఒక ఇంటి సమీపంలో నాగుపాము, త్రాసుపాము సయ్యాటలాడాయి. గమనించిన స్థానికులు ఈ పాముల సయ్యాటను ఎంతో ఆసక్తికరంగా చూశారు.

అక్కడకు చేరుకున్న యువకులు తమ సెల్‌పోన్ ద్వారా పాముల సయ్యాటలకు నాగిని మ్యూజిక్ వేయడంతో ఆ పాములు మరింత ఉత్సాహంగా సయ్యాటలాడాయి.

ఇచ్ఛాపురి... హ్యాట్రిక్‌పై గురి!!

- ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అశోక్

- ఉత్సాహంగా కదులుతున్న టీడీపీ శ్రేణులు

- సమన్వయంతో సాగుతున్న జనసేన, బిజెపి నేతలు

విశాలాంధ్ర - సోంపేట/కవిటి : 1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు జరిగిన ప్రతి సాధారణ ఎన్నికల్లో ఒక్క 2004 మినహా మిగతా పాలన అంతా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీదే. పార్టీ ఏర్పడిన మొదట్లో 1983 సాధారణ ఎన్నికల్లో ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎన్.టి.రామారావు ఈ నియోజకవర్గంలో అడుగు పెట్టింది మొదలు ఇప్పటి వరకు టీడీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతూనే ఉన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ తన తండ్రి బెందాళం ప్రకాష్ స్ఫూర్తితో ఆయన సుదీర్ఘ రాజకీయ పోరాటాన్ని పుణికి పుచ్చుకుని 2014లో రాజకీయ ఆరంగేట్రం చేస్తూ అదే సంవత్సరం ఇచ్ఛాపురం ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి రెండు పర్యాయాలు వరుసగా విజయాలు సాధించి తాజాగా 2024 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయంపై గురి పెట్టిన డాక్టర్ అశోక్ మూడవ సారి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. తన తండ్రి రాజకీయ జీవిత అనుభవాలు, నిరంతరం వెన్నుదన్నుగా ఉంటున్న నియోజకవర్గంలో పార్టీ సీనియర్లు, నాయకులు, కార్యకర్తల నిఖార్సయిన భరోసా, యువనేతగా పార్టీ కేడర్‌లో నిరంతరం నింపుతున్న ఉత్సాహం వెరశి డాక్టర్ అశోక్ గెలుపు ఇచ్ఛాపురం నియోజకవర్గంలో నల్లేరుగా మారింది. 2014 ఎన్నికల్లో తన తొలి విజయానికి తోడుగా కొత్తగా విభజింపబడిన తొలి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం అధికారంలోకి రావడంతో నియోజకవర్గం అభివృద్ధికి అశోక్ తన శాయశక్తులా కృషి చేశారని చెప్పవచ్చు. సోంపేట నుంచి కవిటి, ఈదుపురం మీదుగా ఇచ్ఛాపురం ప్రధాన రహదారి (ఎస్‌కెఇ రోడ్డు) విస్తరణ, కవిటి నుంచి రాజపురం మీదుగా జాతీయ రహదారి వరకు రోడ్డు విస్తరణ, సోంపేట, బారువ, కవిటి, ఇచ్ఛాపురంలలో ఇంటర్, డిగ్రీ కళాశాలలకు అధునాతన భవనాల నిర్మాణం, పలు చోట్ల వంతెనల నిర్మాణం, మౌళిక సదుపాయాల అభివృద్ధి ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు తన పర్యాయంలో చేపట్టి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన ఎమ్మెల్యే అశోక్ తన రెండో పర్యాయంలో మాత్రం ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రభుత్వ లోపాలను ఎదిరించడం, అవినీతిని ప్రశ్నించడంలో సఫలమైనప్పటికి అభివృద్ధి సాధనలో మాత్రం అవకాశాలు సన్నగిల్లాయని చెప్పవచ్చు. అధికార వైకాపా ప్రభుత్వం టీడీపీ ఎమ్మెల్యేలు గెలిచిన స్థానాల్లో పార్టీ ఇన్‌చార్జ్‌లకు అభివృద్ధి పనులు అప్పగించడంతో ఆయా చోట్ల ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రేక్షక పాత్రకు పరిమితమైన విషయం విధితమే. తాజా 2024 ఎన్నికల్లో ఇచ్ఛాపురంలో అధికార వైసీపీకి ఇటు టీడీపీకి ప్రతిష్టాత్మకంగా మారాయిన చెప్పడంలో సందేహం లేదు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైన పిరియా సాయిరాజ్ ప్రస్తుత ఎన్నికల్లో తన సతీమణి విజయ గెలుపు కోసం నిరంతరం శ్రమించడం, వైనాట్ 175లో భాగంగా ఇచ్ఛాపురాన్ని వైసీపీ విజయాల ఖాతాలో వేయాలన్న పార్టీ పట్టుదల నేపథ్యంలో ఇచ్ఛాపురంలో ఇరుపార్టీల మధ్య పోరు రసవత్తరంగా మారింది. రాష్ట్రంలో ఈసారి అధికారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టీడీపీ జనసేన బీజేపీలతో కలిసి ఓటర్లును ఆకర్షించే దిశగా తీసుకు వచ్చిన సూపర్‌సిక్స్ మేనిఫెస్టోలో అశోక్ మరింత ధీటుగా దూసుకుపోతున్నారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ, మండలం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల్లో ఇప్పటికే అనేక చోట్ల వైకాపా నుంచి పెద్దసంఖ్యలో టీడీపీలో చేర్పించడం గ్రామస్థాయిలో ఇంటింటా ప్రచారం చేయడం, పార్టీ కేడర్‌ను సమాయత్తపర్చడంతో పాటు నియోజకవర్గంలో కొంత వరకు పట్టున్న జనసేన పార్టీ ఓటర్లును ఆకర్షించడంలో ఆ పార్టీ ఇన్‌చార్జ్ దాసరి రాజు మరో యువనేత లోళ్ల రాజేష్‌లను కూడా అశోక్ తన ప్రచారంలో కలుపుకుంటూ వెళ్లడం, పలుమార్లు ఎంపీ రామ్మోహన్ నాయుడును ఇచ్ఛాపురం ప్రచారాలకు రప్పించడం,ర్యాలీలు, సమావేశాలతో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వ వైభవం సాధించి విజయసాధన దిశగా అశోక్ చేస్తున్న ప్రయత్నాలకు ప్రజల్లో చక్కని స్పందన లభిస్తోంది.

తగ్గేదేలే అంటున్న నీలోత్తల :

డాక్టర్ అశోక్ సతీమణి నీలోత్తల వైకాపా అభ్యర్థి మహిళ నేత పిరియా విజయకు ప్రచారంలో తగ్గేదేలే అంటూ భర్తకు తోడుగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. పార్టీకేడర్‌తో ప్రతిరోజు కలిసి గ్రామాల్లో ఇంటింటా ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. సూపర్‌సిక్స్ హామీలపై వివరిస్తూ ఇచ్ఛాపురంలో అశోక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని నీలోత్తల అభ్యర్ధన అందరికీ ఆకట్టుకుంటుంది.

ముగింపు సభ ఏర్పాట్లను పరిశీలించిన దువ్వాడ

విశాలాంధ్ర - టెక్కలి : ఈ నెల 24 వ తేదీన జగన్మోహన్ రెడ్డి టెక్కలిలో జరగబోయే బస్సు యాత్ర ముగింపు సభ ఏర్పాట్లు ను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించారు.

భీ ఫామ్ అందుకున్న టిడిపి అభ్యర్థి 'కూన'

విశాలాంధ్ర - ఆమదాలవలస : సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో అభ్యర్థుల కు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదివారం నియో జకవర్గాల వారీగా బీ ఫామ్ లు అందిం చారు. అందులో భాగంగానే ఆముదాల వలస నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు కూన రవికుమార్‌కు బి ఫామ్‌ను అందించారు. మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బి ఫామ్ అందుకొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ కూట మి విజయం తధ్యమని రవికుమార్ తెలిపారు.

బి.ఫారం అందుకున్న శంకర్

విశాలాంధ్ర - అరసవల్లి : ఉండవల్లిలో నారా చంద్రబాబు నాయుడు నివాసం నందు ఆయన చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ అభ్యర్థిగా బి ఫామ్ ను అందుకున్నారు. బి ఫామ్ అందుకున్న గొండు శంకర్. శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థిగా మోదీ, చంద్రబాబు పవన్ కళ్యాణ్ బలపరచిన యువ నాయకుడు గొండు శంకర్ ఆదివారం బి ఫామ్ అందుకున్నారు.

రూ.2.25 లక్షలు నగదు సీజ్

విశాలాంధ్ర - మందస : ఎన్నికల నియమావళిలో భాగంగా మండలం ఉమాగిరి, పితాతొళి గ్రామాల మధ్య ఫ్లయింగ్ స్క్వాడ్ శనివారం వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హరిపురం నుంచి మందస వైపు వస్తున్న ఒక ద్విచక్ర వాహనంను తనిఖీ చేయగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తీసుకు వెళ్తున్న 2.25 లక్షల రూపాయలు నగదు ఫ్లయింగ్ స్క్వా సీజ్ చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించినందుకు నిబంధనల ప్రకారం సొమ్మును సీజ్ చేసి తహిశీల్దార్‌కు అప్పగించడం జరిగినట్లు తెలిపారు.

టీడీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - మందస : మండలం జిల్లాండ గ్రామానికి చెందిన పలువురు టీడీపీ పార్టీలో చేరారు. వీరికి పలాస టీడీపీ కార్యాల యంలో సర్తు హరి, నెయ్యిల రామారావు, కె.సుమన్, రాజేష్, క్రిష్ణ, సోమేష్‌లకు పలాస నియోజక వర్గం సమన్వయకర్త కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో హేమ సుందర్, బాలక్రిష్ణ, లక్ష్మీనారాయణ, పురుషోత్తంలు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం సేవా సంస్థ సభ్యులు వితరణ

విశాలాంధ్ర - కవిటి : మండలంలో గల నెలవంక గ్రామానికి చెందిన దుంప లచ్చయ్యకు ఇన్ఫెక్షన్ సోకవడంతో కాలు తీసువేయడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవా సంస్థ సభ్యులు ఆదివారం ఆయనకు 11 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవ సంస్థ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

6వ తరగతి ప్రవేశ పరీక్షకు 181 మంది హాజరు

విశాలాంధ్ర - కవిటి : మండలంలో గల రాజపురం ఏపీ మోడల్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన 6వ తరగతి ప్రవేశ పరీక్షకు 181 మంది విద్యార్థులు హాజరైనారని ప్రిన్సిపల్ ఎం.ఈశ్వరరావు తెలిపారు. మొత్తం 187 మంది దరఖాస్తు చేసుకోగా ఆరుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.పరీక్షను మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జి పరిశీలించారు. విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి నరసింహమూర్తి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి నర్సింహమూర్తి ఆదివారం సారవకోట మండలం గిరిజన గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని గుర్తించి హస్తం గుర్తుకు ఓటు వేయమని కోరారు. ఆయనతో కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యులు మామిడి సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు.

జీడి తోట దగ్ధం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి- మండలం హెచ్ ఎన్. పేట పంచాయతీ సీతారాంపురం గ్రామానికి చెందిన డబ్బీరు రామారావు జీడి తోట ఆదివారం అగ్నికి దగ్ధమైంది. సుమారు ఎకరా విస్తీర్ణంలో చెట్లు కాలిపోగా, లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు అంటున్నాడు. పంట చేతికి వచ్చిన టైంలో గుర్తు తెలియని వ్యక్తులు తోటను కాల్చి వేశారని రోధిస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశానని తోట యాజమాని డబ్బీరు. రామారావు అన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు 21 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - పొందూరు : మోడల్‌లో 6వ తరగతి ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన ప్రవేశపరీక్షకు 21 మంది గైర్హాజరయ్యారు. మండలం వావిలపల్లిపేట మోడల్ పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. 271 మంది విద్యార్థులు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోగా వారిలో 250 మంది హాజరైనట్లు మోడల్స్కూల్ ప్రిన్సిపాల్ హెచ్ ప్రభాకరరావు తెలిపారు. ప్రవేశపరీక్షలకు హాజరైన విద్యార్థులకు తోడుగా వచ్చిన తల్లిదండ్రులకు పాఠశాల సమీపంలో నీడలేక అవస్తలు పడ్డారు.

రాళ్ళపాడు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ధర్మాన పూజలు

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ ఆదివారం ఆన్‌లైన్‌లో నామినేషన్ నింపి, రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ అప్‌లోడ్ చేశారు. అంతకు ముందు పోలాకి మండలం, రాళ్ళపాడు గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆన్‌లైన్‌లో నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన సెట్-2 నామినేషన్‌ను నరసన్నపేట ఆర్.ఓ కార్యాలయానికి వెళ్ళి సమర్పిస్తారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు, మహిళలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఈసి సభ్యురాలు, ధర్మాన పద్మప్రియ, నియోజకవర్గ యువ నాయకులు, ధర్మాన రామలింగంనాయుడు, జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య, డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట, జలుమూరు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, వాన గోపి, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, నరసన్నపేట మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైసిపి నాయకులు, చింతు రామారావు, కణితి కృష్ణారావు, ముద్దాడ బైరాగినాయుడు, సురంగి నర్సింగరావు, రాజాపు అప్పన్న, బగ్గు రమణయ్య, పొట్నూరు సాయిప్రసాద్, మొజ్జాడ శ్యామలరావు, యాళ్ళ జగన్నాధం, ధర్మాన జగన్మోహన్‌రావు, కణుసు సీతారాం, తోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడే అచ్చెన్నాయుడు నామినేషన్

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా అచ్చెన్నాయుడు పోటీ చేయునున్నారు.కాబట్టి రేపు ఉదయం 7 గంటలకు కోట బొమ్మాళి శ్రీశ్రీశ్రీ కొత్తమ్మతల్లి అమ్మవారి దేవాలయానికి చేరు కొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొని తదుపరి 8 గంటలకు టెక్కలి అమర్నాథ్ లాడ్జి సెంటర్‌కు చేరుకొని అక్కడ నుండి ర్యాలీగా అంబేద్కర్ జంక్షన్ వరకు వెళ్లి అక్కడ బహిరంగ సమావేశంలో పాల్గొని అనంతరం నామినేషన్ వేస్తారు.కావున టెక్కలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు,జనసేన,బీజేపీ పార్టీల ముఖ్య నాయుకులుకు, కార్యకర్తలుకు మరియు ఓటర్లు హాజరై కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరారు.

నాటుసారా స్వాధీనం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : గ్రామంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న సమయంలో అక్కడ నాటుసారాను స్వాదీనం చేసుకున్నట్టు స్థానిక ఎస్ఐ రాజేష్ తెలిపారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల ంలో గల కొత్తూరు గ్రామంలో ఆదివారం నాడు పాతపట్నం సీఐ నల్లి సాయి ఆధ్వర్యంలో మెళియాపుట్టి, పాతపట్నం పోలీసులు, కేంద్ర బలగాలతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామమంతా జల్లెడ పట్టగా సుమారు 600 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోగా 20 లీటర్ల బెల్లపు ఊటలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. వారితో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాలం ద్వారా ధర్మాన కృష్ణదాస్ నామినేషన్

విశాలాంధ్ర - పోలాకి : నరసన్నపేట నియోజకవర్గం వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్మాన కృష్ణ దాస్ అంతర్జాలం ద్వారా నామినేషన్ దాఖలు చేశారు.ఈ మేరకు ఆదివారం మండలంలో రాళ్లపాడు శ్రీ అభయాం జనేయ స్వామి వారి దేవాలయంలో కార్యక్రమం ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి సుముహూర్తం మేరకు నామినేషన్ పత్రాలలో సంతకం చేసి ఎన్నికల కమిషన్ పేజీలో అంతర్జాలం ద్వారా నామినేషన్ సమర్పించారు. కాగా ఈనెల 25 గురువారం ధర్మాన కృష్ణదాస్ అధికారి పూర్వకంగా నామినేషన్ వేయి నున్నట్లు పార్టీ వర్గాలు తెలిపారు. జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్డి శాంతి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు మండలం లోని పలు గిరిజన గ్రామాలను కొత్తూరు పిఏసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ ఆదివారం సందర్శించారు. పర్యటించారు. పాత పట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం నామినేషన్ వేస్తున్నారని, నామినేషన్ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తెలిపారు. పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని గిరిజనులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చింతాడతో పాటు మెట్టూరు బిట్టు-2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, వైసిపి పార్టీ కొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి వరహాలింగం, సిహెచ్‌సి కమిటీ కన్వీనర్ రంగ, గొట్టిపల్లి మాజీ ఎంపీటీసీ మోహన, పతివాడ శివాజీ తదితరులు ఉన్నారు.

కార్డెన్ చర్చ్‌లో 15 వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : 15 ద్విచక్ర వాహనాలు స్వాధీనం సారవకోట మండల కేంద్రంలో పోలీసులు ఆకస్మిక కార్డెన్ సెర్చ్ నిర్వ హించారు. ఆదివారం ఉదయం నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఎస్సై జి అప్పారావు తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వ హించారు. ఎన్నికల వేళ గ్రామాలలో అపరిచిత వ్యక్తులు వచ్చే అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామని అన్నారు. ఈ తనిఖీలలో పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఆటంకాలు, హెచ్చరికలు దాటి ఎంజీఆర్ చేతికి టీడీపీ బీ.ఫారం

విశాలాంధ్ర - కొత్తూరు : ఎంజీఆర్ టీడీపీ అభ్యర్థా ? ససేమిరా కుదరదు మార్చవలసిందే అన్న పాతపట్నం టీడీపీ ఇన్చార్జి మాజీ ఎంఎల్ఏ కలమట వెంకటమణ మూర్తి హెచ్చ రికలు, నిరసన ర్యాలీలు ఏక్షణమైనా టికెట్ మార్పు ఖాయమని తనకే టికెట్ అని నిన్నటి వరకు కలమటలో ఆశలు ! ఇవన్నీ అధిగమించి చివరకు టీడీపీ అధిష్టానం ముందుగా ప్రక టించిన అభ్యర్థి మామిడి గోవిందరావుకు టీడీపీ బి ఫారం దక్కింది టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా బి.ఫారం ఇచ్చారు.